W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక



ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

15-6-2025



రేపు పాలేరు నియోజకవర్గంలో

## మంత్రి పొంగులేటి పర్యటన

రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీని వాసరెడ్డి ఆదివారం పాలేరు నియోజ కవర్గం లో పర్యటించనున్నారు. ఈ మేరకు శనివారం ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

02

# రైతు నేస్తానికి ఏర్పాట్లు పూర్తి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్
- సీఎం రేవంత్ రెడ్డి రైతులతో ముఖాముఖి

భద్రాద్రి కొత్తగూడెం, మహా



ఈ నెల 16 సోమవారం జరుగు రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి రైతులతో ముఖాముఖి మాట్లాడుతారని, ఈ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. సోమవారం నిర్వహించి రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా సాయంత్రం నాలుగు గంటలకు రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రైతులతో ముఖాముఖి మాట్లాడు నున్న నేపథ్యంలో కార్యక్రమ ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో శనివారం కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.

06



## ప్రతీ అడుగు పచ్చదనం చేయాలి

07

సింగరేణి సంస్థ సీఎండీ ఎన్. బలరాం

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా సింగరేణి సంస్థ "ప్రతీ అడుగు పచ్చదనం" నినాదంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపడుతుందని, దీనిలో అధికారులు, ఉద్యోగులు, స్థానికులు అందరూ పాల్గొనేలా ప్రత్యేక చొరవ చూపాలని సింగరేణి సంస్థ సీఎండీ ఎన్. బలరాం ఆదేశించారు.



## చిలుకూరు కాంగ్రెస్ కంచుకోటగా మారిందా?

- వంశీకృష్ణ నేతృత్వంలో భారీగా కాంగ్రెస్ చేరికలు
- గ్రామ అభివృద్ధికి ప్రజా ప్రభుత్వంపై విశ్వాసం
- మొదటి ఏకగ్రీవ పంచాయతీగా చిలుకూరు దూసుకెళ్తోందా?

09

తెలంగాణ ప్రజా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాల ప్రభావం మధిర నియోజకవర్గం లోని మారుమూల గ్రామాల వరకూ ప్రభావ వంతంగా ప్రసరిస్తోంది. ఇటీవలి ఉదాహరణగా చిలుకూరు గ్రామం నిలుస్తోంది.

# సొంతింటి కల కాంగ్రెస్‌తోనే..

నేలకొండపల్లి, జూన్ 14 మహా: కాంగ్రెస్ హాయంలోనే పేదల సొంతింటి కల నెరవేరుతుందని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్ అన్నారు. మండలం లోని గువ్వలగూడెం లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను శనివారం పరిశీలించారు. లబ్ధిదారులను కలిసి పనులు గురించి ఆరా తీశారు. ఇసుక కోరత ఇతరత్రా సమస్యలను లబ్ధిదారులు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు



చేస్తున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమం' కోసం ప్రభుత్వం పాటుపడుతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం మాయమాటలతో పబ్బం గడిపిందని అన్నారు. ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు శర వేగంగా -పూర్తి చేయాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో క్లీన్ సీప్ చేసేందుకు ప్రతీ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆదివారం కూసుమంచి క్యాంపు కార్యాలయం లో జరిగే సమావేశం ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు వంగూరి వెంకటేశ్వర్లు, లిక్కి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



## సామూహిక అక్షరాభ్యాసం

### అక్షరాభ్యాసం చేయించిన ప్రధానోపాధ్యాయుడు హరిలాల్

కూసుమంచి, జూన్ 14,మహా: కూసుమంచి మండల జీళ్ళచెరువు ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు హరిలాల్ ఆధ్వర్యంలో శనివారం శాస్రోక్తంగా, సంప్రదాయబద్దంగా అక్షరాభ్యాసా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు చిన్నారుల చేత అక్షరాలు దిద్దించారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు హరిలాల్ మాట్లాడుతూ తల్లిదండ్రులకు బడి ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రవేశాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయలక్ష్మి, సేమియా, నాగశిరోమణి, స్వప్నా శీల, ఎస్ఎంసీ చైర్మన్ ముద్రబోయిన సూరమ్మ, గ్రామ దీపికా మౌనిక, కృష్ణకుమారి, అంగన్ వాడీ టీచర్లు ఆదిలక్ష్మి, సరితా, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## కేసుల సత్వర పరిష్కారానికి లోక్ అదాలత్



భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 14 (మహా): క్షణికావేశంలో చేసిన తప్పులను పెద్దమనసుతో క్షమించి రాజీమార్గంలో పయనించాలని సూచించారు. సమాజ సుఖశాంతులకు రాజీమార్గమే ఉత్తమమని న్యాయమూర్తి అన్నారు. కలహిస్తున్న కక్షిదారుల ముఖాలపై చిరునవ్వు చూడడమే లోక్ అదాలత్ ధ్యేయమని స్పష్టం చేశారు. కలహాలు లేని సమాజమే అభివృద్ధి చెందుతుందని అన్నారు. కుటుంబ కలహాలను విడనాడి తమ యొక్క కేసులను సామరస్యంగ రాజీమార్గం ద్వారా జాతీయ లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవడం ద్వారా డబ్బు, సమయం ఆధాతో పాటు ఇరువురు స్వేచ్ఛ జీవితాన్ని గడుపుతారని శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన న్యాయ అవగాహన కార్యక్రమంలో న్యాయమూర్తి తెలిపారు. ఇంట్లో భార్యాభర్తలు చిన్న చిన్న సమస్యలను అక్కడే పరిష్కరించుకోవాలని కోర్టు మెట్ల వరకు రావద్దని తెలిపారు. కోర్టు కేసుల సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని అందుకు జాతీయలో లోక్ అదాలత్ మంచి వేదిక అని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ తెలిపారు. కక్షిదారులకు మధ్యాహ్నం పులిహోర,మంచినీటి సదుపాయాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కె. కిరణ్ కుమార్, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె. సాయి శ్రీ, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి రవికుమార్, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి. పురుషోత్తం రావు, డిప్యూటీ కౌన్సిల్ పి.నిరంజన్ రావు న్యాయవాదులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో క్రిమినల్ అప్పీల్‌ను పరిష్కరించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్

భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 14 (మహా): జాతీయ లోక్ అదాలత్ లో క్రిమినల్ అప్పీల్ ను శనివారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ఇరు వర్గాల కక్షిదారులతో చర్చించి అప్పీల్ ను పరిష్కరించారు. కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్ ఏరియా కు చెందిన షేక్ కతీజా బేగం తన భర్త సికింద్రాబాద్ కు చెందిన డిఫెన్స్ కు సంబంధించిన మూడు పోర్టులో ఇంజనీరు షేక్ నజీర్ పై 2014లో డొమెస్టిక్ వాయలెన్స్ కేసు దాఖలు చేసింది. ఆ కేసు లో మనోవర్తి ఇవ్వాల్సిందిగా షేక్ నజీర్ ను కోర్టు ఆదేశించింది . దీంతో షేక్ నజీర్ జిల్లా కోర్టులో అపీలు దాఖలు చేసుకొన్నారు . శనివారం ఇరువర్గాల కక్షిదారులతో చర్చలు జరిపిన అనంతరం ఎస్ . కె.నజీర్ తన భార్య కతీజా బేగంకు ఒక లక్షా యాభైవేల రూపాయలు పూర్తి పరిష్కారంగా కోర్టు లో చెల్లించాడు . షేక్ నజీర్ తరపున అరకల రవికుమార్ , షేక్ ఖతీజ బేగం తరపున బాగ మాధవరావులు న్యాయవాదులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ నిరంజన్ రావు పాల్గొన్నారు.



## రేపు పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి పర్యటన

కూసుమంచి, జూన్ 14, మహా: రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం పాలేరు నియోజ కవర్గం లో పర్యటించనున్నారు. ఈ మేరకు శనివారం ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా ఉదయం 09.30గంటల నుంచి మధ్యాహ్నం 02.00గంటల వరకు పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, ఏదులాపురం మున్సిపాలిటీకి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో వేరువేరుగా సమావేశమవుతారని తెలిపారు. కావున ఆయా మండలాలకు చెందిన ముఖ్యులంతా సకాలంలో హాజరు కావాల్సిందిగా కోరారు. సమావేశం అనంతరం సాయంత్రం 04.30గంటల నుంచి తిరుమలాయపాలెం మండలంలోని బచ్చోడు, రాజారం, సోలిపురం, కాకరవాయి గ్రామాల్లో పర్యటించి బీటీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారని పేర్కొన్నారు. కావున మండలంలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై మంత్రి పొంగులేటి పర్యటనను జయప్రదం చేయాలన్నారు.



### స్కూల్ పిల్లలను రవాణా చేసే వాహనాలు

# మంచి స్థితిలో ఉండాలి



**నేలకొండపల్లి, జూన్ 14 మహా:** విద్యాసంస్థలు, పాఠశాలలు ప్రారంభమైనాయి ఈ సందర్భంగా పాఠశాలలకు విద్యార్థులను రవాణా చేసే వాహనాలు మంచి కండిషన్ లో ఉండాలని, వాహనాల నిర్వహణలో నియమనిబంధనలు పాటించాలని, స్థితిగతులను ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలి, లోపాలు సవరించుకోవాలి అని విద్యాసంస్థల యాజమాన్యాలను, వాహనాల యజమానులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్ఐ పి సంతోష్ మాట్లాడుతూ విద్యాసంస్థలకు విద్యార్థులను రవాణా చేస్తున్నటువంటి బస్సులు, వ్యానులు, ఆటోలు, ఇతర రవాణ తరహా వాహనాలు ఏవైనా మంచి కండిషన్ లో ఉండాలని, వాటి నడిపే డ్రైవర్లు మంచి నైపుణ్యం కలిగి క్రమశిక్షణతో వాహనాలు నడపాలి అన్నారు. వాహన సామర్థ్యానికి మించి పిల్లలను రవాణా చేయవద్దు అన్నారు. వాహనాల్లో మ్యూజిక్ పరికరాలు ఉపయోగించవద్దు అని అన్నారు. అతివేగంగా వాహనాలు నడపవద్దు, మద్యం మత్తులో వాహనాలు నడపవద్దు, రోడ్డు క్రాసింగ్ ల వద్ద అత్యంత జాగ్రత్తగా ఉండాలి అన్నారు. విద్యార్థులను తీసుకొచ్చే క్రమంలో అసభ్యంగా ప్రవర్తిస్తే చట్టపరంగా కఠినంగా చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు. తనిఖీలు నిర్వహిస్తాం నిభందనలు పాటించకపోతే చర్యలు తప్పవు అన్నారు. పిల్లల తల్లిదండ్రులు కూడా జాగ్రత్తలు పాటించాలని అన్నారు.

## రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహణ




**ఖమ్మం సిటీ, మహా:** ఖమ్మం లో జోయా అలుక్కాస్ ఖమ్మం బ్రాంచ్ ఆధ్వర్యంలో ప్రపంచ రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి శ్రీమతి కలావతిబాయి హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "రక్తదానం ఒక పుణ్య కార్యం. ఒక్కొక్కరికి ఇచ్చే రక్తం జీవితం ప్రసాదించే వరం వంటిది. రక్తదానం చేయడం ద్వారా ప్రమాదాలు, శస్త్రచికిత్సలు, ప్రసవ సమయంలో, అనారోగ్య పరిస్థితుల్లో ఉన్న రోగులకు ప్రాణదాతలుగా మారవచ్చు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనల ప్రకారం ప్రతి ఆరోగ్యవంతుడు నియమితంగా రక్తదానం చేయడం ద్వారా సమాజానికి విశేష సేవ చేయగలుగుతారు. రక్తదానం వల్ల రక్తంలోని కొత్త కణాలు ఉత్పత్తి కావడంతో ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుంది." ఈ కార్యక్రమంలో ప్రముఖులు డీసీహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్ గారుమెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎల్. కిరణ్ కుమార్ , ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ రామరావు , వైస్ ప్రిన్సిపాల్: డాక్టర్ సృజన, డాక్టర్ శర్మిల , సిబ్బంది: శ్రీ ఎస్. రామకృష్ణ , ఎం.డి. మహ్మూద్ అలీ , సిబ్బంది పిఆర్ఓ శ్రీ దినేష్ , ల్యాబ్ టెక్నీషియన్ రహీమ్ జాయ్ అలుక్కాస్ ఖమ్మం బ్రాంచ్ మేనేజర్ అనుప్ పాల్గొన్నారు.

# విత్తన చట్టం రూపకల్పనకు సలహాలు అందించాలి

## రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి



**ఖమ్మం, మహా:** రైతులకు మేలు చేసే కోణంలో విత్తన చట్టం రూపకల్పనకు సలహాలు అందించాలని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి అన్నారు. శనివారం రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్, జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో విత్తన చట్టం ముసాయిదా బిల్లుపై కమిటీ సమావేశాన్ని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ఖమ్మం ఉమ్మడి జిల్లా పరిధిలోని వ్యవసాయ అధికారులు, విత్తన డీలర్లు, రైతు సంఘాల ప్రతినిధులతో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి మాట్లాడుతూ నకిలి విత్తనాల కారణంగా రైతులు అనేక నష్టాలు పాలవుతున్నారని, ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన మాట మేరకు ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి కలిసి తెలంగాణ రాష్ట్ర పరిధిలో చట్ట ప్రకారం రైతులను ఆదుకునేందుకు విత్తన చట్టం ముసాయిదా బిల్లు తయారు చేసిందని అన్నారు. విత్తన చట్ట ముసాయిదా బిల్లుపై రైతుల అభిప్రాయాలను తెలుసుకొని, ఎటువంటి అంశాలు చేరిస్తే రైతులకు మేలు జరుగుతుందో తెలుసుకునేందుకు ప్రతి ఉమ్మడి జిల్లా పరిధిలో సమావేశాలు నిర్వహిస్తున్నామని అన్నారు. పత్తి, మిర్చి సాగు చేసే రైతులు చాలా కాలంగా నష్టపోతున్నారని అన్నారు. రైతులకు పూర్తి స్థాయిలో న్యాయం జరగాలనే ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు. రైతులు లేబుల్ లేని విత్తనాల ప్యాకెట్లు, లూజ్ విత్తనాలను ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయవద్దని అన్నారు. ప్రతి జిల్లాలో రైతులకు అవసరమైన విత్తనాలు అందుబాటులో పెట్టడం జరిగిందని అన్నారు. రైతులు అధికారులతో సమన్వయం చేసుకొని నకిలీ విత్తనాలు అరికట్టేందుకు కృషి చేయాలని అన్నారు. రైతు సంక్షేమ కమీషన్ సభ్యులు ఆర్. గోపాల్ రెడ్డి మాట్లాడుతూ గతంలో రైతు తన విత్తనం ఉత్పత్తి చేసుకొని పంటలు పండించేవారని, నేడు ఆ పరిస్థితి లేకుండా పోయిందని అన్నారు. గతంలో ములుగు జిల్లాలో నకిలీ మొక్కజొన్న విత్తనాల ద్వారా 4 వేల ఎకరాలలో పంట నష్టం జరిగితే రైతులకు 4 కోట్ల రూపాయల పరిహారం సంబంధిత కంపెనీ ద్వారా అందించడం జరిగిందని అన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది జరిగిన రైతు సంక్షేమ కమీషన్ కు ఫిర్యాదు అందిస్తే వారి తరపున సంపూర్ణ పోరాటం చేయడం జరుగుతుందని అన్నారు.గతంలో పేదలు తిన్న ఆహారం నేడు ధనవంతులు తింటున్నారని తెలిపారు. వరి పంటతో పాటు పప్పు దినుసులకు కూడా బోనస్ ఇవ్వాలని కోరారు. గత సంవత్సరం 21 వేలు ఉన్న మిర్చి పంట ఈ సంవత్సరం 12 వేలకు పడిపోయిందని, దీని వల్ల రైతులు నష్టపోయారని తెలిపారు. కార్యక్రమంలో లిన్యాయవాది సునీల్ మాట్లాడుతూ, విత్తన చట్టం కోసం రాష్ట్ర ప్రభుత్వం ముసాయిదా బిల్లు తయారు చేసేందుకు కమిటీ ఏర్పాటు చేసిందని అన్నారు. ఒప్పంద వ్యవసాయం పేరిట రకరకాల సాగు జరుగుతోందని అన్నారు. కొత్త చట్టం లో రైతుల కోణంలో ఎటువంటి నిబంధనలు ఉంటే బాగుండాలో సూచనలు అందించాలని అన్నారు. విత్తనాల ప్రకటనలపై రెగ్యులేషన్ ఉండాలని, విత్తన ఉత్పత్తి రైతుల హక్కుల గురించి కూడా చట్టంలో పొందుపర్చాలని అన్నారు.నాణ్యత లోపాల వల్ల రైతుకు నష్టం కలిగితే పరిహారం పొందే విధానం ఉండాలని అన్నారు. విత్తనాలు కొనుగోలు చేసిన రైతు వినియోగదారుడు అవుతారని నష్టపోతే, వినియోగదారుల ఫోరం వెళ్ళవచ్చని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిందని తెలిపారు. రైతుకు కలిగిన మానసిక శోభకు కూడా పరిహారం కోరవచ్చని అన్నారు.

## సెంట్రల్ డీఎస్పీగా గిరిజన యువకుడు



**కారేపల్లి, మహా:** మండల పరిధిలోని మేకల తండాకు చెందిన కాంగ్రెస్ నేత భానోత్ రామ్మూర్తి కుమారుడు బానోతు లక్ష్మీ వరప్రసాద్ సెంట్రల్ డీఎస్పీ పోస్ట్ కు ఎంపికయ్యారు. యూపీఎస్సీ నిర్వహించిన సీఏపీఎఫ్ ఎగ్జామ్ లో 256 వ ర్యాంక్ సాధించి సీఐఎస్ఎఫ్ సెంట్రల్ డీఎస్పీగా సెలెక్ట్ అయ్యారు. కారేపల్లి హోలీఫెయిత్ స్కూల్లో ప్రాథమిక విద్యను అభ్యసించి యూనివర్సిటీ ఆఫ్ ఢిల్లీలో డిగ్రీ పూర్తి చేసి, సోషియాలజీలో పీజీ చేసిన లక్ష్మీ వరప్రసాద్ యు పి ఎస్ సి నిర్వహించిన సీఏపీఎఫ్ ఎగ్జామ్ లో ప్రతిభ కనబరచడం హర్ష నీయమని కొనియాడుతూ కారేపల్లి మండల వాసులు లక్ష్మీ వరప్రసాద్ కు అభినందనలు తెలిపారు. ఇద్దరు కూతుళ్లను ఎంబిబిఎస్ చదివించి, కుమారుడిని కూడా ఉన్నత చదువులు చదివించి సెంట్రల్ డిఎస్పీగా ఎంపికయ్యేందుకు ప్రోత్సహించిన తల్లిదండ్రు లు బానోతు విజయ-రామ్మూర్తి నాయక్ లకు మేకల తండా వాసులు అభినందనలు తెలిపారు.

## వివాద స్థల విషయమై ఎస్సై విచారణ

**కారేపల్లి, మహా:** కారేపల్లి క్రాస్ రోడ్ లోనే వివాదాస్పదంగా ఉన్న ఇంటి స్థల విషయమై శనివారం కారేపల్లి ఎస్సై బైరు గోపి విచారణ చేపట్టారు. గత కొంతకాలంగా ఇంటి స్థలం ఇరు వర్గాల మధ్య వివాదం కొనసాగుతుంది. ఇరు వర్గాలకు చెందిన వారు సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో, వారి ఫిర్యాదు మేరకు ఎస్సై బైరు గోపి ఘటన స్థలాన్ని పరిశీలించి విచారణ చేశారు. రెండు వర్గాలకు సంబంధించిన వారు ఇచ్చిన సమాచారాన్ని నమోదు చేసుకున్నారు. వివాద స్థలం సంబంధించి ఇది వర్గాల మధ్య ఉన్న ఆధారాలను సేకరించారు. ఈ వివాద స్థలంలో ఎవరు కూడా ఎ లాంటి కట్టడాలను చేపట్టకూడదని ఆయన సూచించారు.

# రాజీ చేసుకున్న కేసులకు లోక్ అదాలత్‌తో పరిష్కారం

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. రాజగోపాల్



**ఖమ్మం, మహా:** లోక్ అదాలత్ లో కేసును ఇరుపక్షాలు రాజీ చేసుకుంటే శాశ్వత పరిష్కారం లభిస్తుందని, అంతిమ తీర్పుపై ఎటువంటి అప్పీల్ కు అవకాశం వుండదని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. రాజగోపాల్ తెలిపారు. శనివారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయ ఆవరణలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.వి. చంద్రశేఖర్ రావు అధ్యక్షతన నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో అదనపు జిల్లా సెషన్స్ జడ్జ్ కె. ఉమా దేవి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు టి. వెంకటేశ్వర్ రావు లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జి. రాజగోపాల్ మాట్లాడుతూ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకొని సివిల్, రాజీపడదగ్గ క్రిమినల్ కేసులు రాజీ చేసుకోవాలని, ఎటువంటి రుసుము, సమయం వెచ్చించాల్సిన అవసరం లేదని తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా పెండింగ్ కేసులు సత్వర పరిష్కారమే కాకుండా ప్రీ లిటిగేషన్ (భార్య భర్తల కేసులు, డబ్బు సంబంధించిన కేసులు, సివిల్ తగాదాలు) కూడా పరిష్కారం అవుతాయని అన్నారు. చెక్ బౌన్స్ కేసులు చర్చల ద్వారా లోక్ అదాలత్ లో పరిష్కారం చేసుకోవచ్చని అన్నారు. మోటార్ వాహన ప్రమాద కేసులు, అక్క చెల్లెల్లు, అన్నదమ్ముల కేసులు, భార్య భర్తల మధ్య వివాద కేసులను లోక్ అదాలత్ ద్వారా సెటిల్మెంట్ చేసుకోవాలని అన్నారు. న్యాయ సేవా సంస్థ కోర్టు దగ్గర రెగ్యులర్ గా అందుబాటులో ఉంటుందని, మన దగ్గర స్పెషల్ మీడియేషన్ సెంటర్, శిక్షణ పొందిన మీడియేటర్స్ కూడా ఉన్నారని, వారి సహకారంతో కేసులు పరిష్కరించుకోవచ్చని అన్నారు. లోక్ అదాలత్ ద్వారా ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు 3 వేల 500 సివిల్, క్రిమినల్ కేసులను రాజీ చేసామని తెలిపారు. 62 మోటార్ వెహికల్ ప్రమాద కేసులలో రాజీ ద్వారా 2 కోట్ల 80 లక్షల పరిహారం ఇప్పించడం జరిగిందని అన్నారు. లోక్ అదాలత్ లో కక్షిదారులు, భీమా కంపెనీలు కూర్చొని మాట్లాడుకుంటే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు.

# రోడ్డుకు మోక్షం ఎప్పుడు?

**టేకులపల్లి - మహా:** టేకులపల్లి మండలం మద్రాస్ తండా పంచాయతీ తండా నుండి గంగాపురం గ్రామం సుమారు రెండు కిలోమీటర్ల పొడవు రోడ్డును గత రెండు సంవత్సరాల క్రితం కంకర పోశారు రోడ్డు వేయడం మరిచారు కంకర పైకి తేలడంతో వాహనదారులకు పొలాలకు చేనులకు వెళ్లే రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి ఈ సమస్యను అధికారులు దృష్టి సాదించి త్వరితగతిన పూర్తి చేయాలని తమ గోడును పట్టించుకోవాలని వాపోతున్నారు



# ఎస్సీ ఉద్యోగుల రోస్టర్ రికార్డులను పరిశీలించిన చీఫ్ లైజనింగ్ ఆఫీసర్



**ఇల్లెందు , మహా:** ఇల్లందు ఏరియాలోని పనిచేస్తున్న సింగరేణి ఎస్సి ఉద్యోగుల రోస్టర్ రికార్డులను శనివారం చీఫ్ లైజనింగ్ ఆఫీసర్ ( మణుగూరు జిఎం) డి రామచందర్ కమిటీ సభ్యులు డాక్టర్ ఈ రాజేశ్వర్, ఎం వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, ఈ తిరుపతి, కె శ్రీనివాసరావు, పాల్గొన్నారు. ఇల్లందు ఏరియాలో పనిచేస్తున్న ఎస్సీడబ్ల్యూవి ఉద్యోగుల ఏరియా స్థాయి అంతర్గత నియామకాలు పదవుల్లో షెడ్యూల్ క్యాస్ట్ రిజర్వేషన్ నియామకాల అమలుకు సంబంధించిన రోస్టర్ రికార్డులను చీఫ్ లైజనింగ్ ఆఫీసర్ కమిటీ సభ్యులు పరిశీలించారు. ముందుగా ఏరియల్ జనరల్ మేనేజర్ వి కృష్ణయ్య ను ఘనంగా స్వాగతించారు. అనంతరం ఏరియాలోని వివిధ గనులు విభాగాలలో ఉన్న ఖాళీలను అనుగుణంగా చేపట్టిన నియామకాలు పదోన్నతుల వివరాలను డి.జి.యం. (పర్సనల్) జీవి మోహన్ రావు అందించారు. ప్రభుత్వ ఉత్తర్వులను అనుగుణంగా ఏరియాలో అమలు చేస్తున్న రూల్ ఆఫ్ రిజర్వేషన్ పద్ధతిని అడిగి తెలుసుకున్నారు. షెడ్యూల్ తెగల రిజర్వేషన్ నిష్పత్తి ప్రకారం వివిధ గనులు విభాగాలలోని ఖాళీలను భర్తీ చేయాలని ఏరియాలో ఉన్న బ్యాక్ లాగ్ ఖాళీల వివరాలు అర్హత ప్రమాణాలపై అవగాహన కల్పించాలని ఎసి ఉద్యోగుల సంఘం ప్రతినిధులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి.యం. రామస్వామి, ఎస్సీ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు కాంగ్రెస్ అమలు చేయాలి




**కారేపల్లి, మహా:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్ని అమలు చేయాలని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి టీ.ఝాన్సీ డిమాండ్ చేశారు. శనివారం సింగరేణి మండలం టేకులగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ పథకాలు ప్రకటిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని వాయిదాల మీద వాయిదాలు వేస్తుందని విమర్శించారు. గత ప్రభుత్వం అవలంబించిన విధానాలనే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తుందని అన్నారు. పేదలకు సంక్షేమం పథకాలు అందడం లేదని, పథకాలన్నీ కాంగ్రెస్ కార్యకర్తలకి అప్పజెప్తున్నారని ఆరోపించారు. రైతు భరోసా, రైతు రుణమాఫీ ఆగిపోయాయని పెట్టుబడులకు అప్పు దొరక్క రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆగిన రైతు భరోసా రుణమాఫీ వెంటనే అమలు చేయాలని ఆగిన రైతు భరోసా రుణమాఫీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ఇచ్చిన హామీల అమలు చేయాలని, లేని యెడల పోరాటాలతో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ మండల కార్యదర్శి గుమ్మడి సందీప్, నాయకులు గుగులోతు తేజ బిక్కసాని భాస్కర్, ధరావత్ సక్రు, పులకాని సత్తిరెడ్డి, గుమ్మడి సరోజిని, అనసూర్య, లఘుపతి, తేజావత్ రంగ్యా, వెంకటేశ్వర్లు, శ్రీను పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మలను కలిసిన కలెక్టర్



**ఖమ్మం, మహా:** ఖమ్మం జిల్లా నూతన కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన అనుదీప్ దురిశెట్టి శనివారం హైదరాబాద్‌లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి ఆయనను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి హార్దిక అభినందనలు తెలిపారు. అనుదీప్ దురిశెట్టి యూపీఎస్సీ టాపర్‌గా ఉన్న సందర్భాన్ని ప్రస్తావించిన తుమ్మల యువ అధికారిగా ప్రజలకు చేరువయ్యే పాలన అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లా అభివృద్ధిలో ఆయన పాత్ర కీలకంగా ఉంటుందని తెలిపారు. రైతు సమస్యల పరిష్కారానికి, ప్రజాపాలనలో పారదర్శకతకు ఆయన నాయకత్వం దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. కలెక్టర్ దురిశెట్టి మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలోని ప్రధాన అంశాలపై త్వరితంగా అవగాహన పెంచుకుని, సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా చర్యలు తీసుకుంటానని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, స్పందించే పాలన అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మంత్రి కార్యాలయ సిబ్బంది, కొందరు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# విశ్వనాథపల్లిలో హెచ్ఐవి అవగాహన సదస్సు



**కారేపల్లి, మహా:** కారేపల్లి మండలం విశ్వనాథపల్లి వైఆర్జీ కేర్ లింక్ వర్కర్స్ స్కీం ఆధ్వర్యంలో హెచ్ఐవి పై అవగాహన సదస్సును శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణి వైద్యాధికారి సురేష్ వైఆర్జీ కేర్ లింక్ వర్కర్ స్కీం డీఆర్పీ శివయ్య, ఆదెర్ల శంకర్ లు మాట్లాడుతూ హెచ్ఐవి నాలుగు రకాలుగా వస్తుందని, దానిని నివారించే విధివిధానాలు వివరించారు. హెచ్ఐవి పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. హెచ్ఐవి వచ్చిన భయపడాల్సిన అవసరం లేదని మనోధైర్యంతో ఉండి ప్రభుత్వం అందించే ఏఆర్టి మందులు క్రమం తప్పక వాడాలని, అవి మనిషిలో ఉన్న రోగ నిరోధక శక్తిని పెంచి జీవితాన్ని పెంపొందిస్తుందన్నారు. టీబీ, సుఖ వ్యాధులు వ్యాప్తి, వాటి నివారణ పద్ధతులు తెలిపారు అనంతరం హెచ్ఐవి, టీబీ పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ సూర్యం, విజయకుమారి, సరస్వతి, ఎల్ టి రామకృష్ణ, హెచ్ పి మహేశ్వరి, కళ్యాణి, ఏఎన్ఎం అంజలి, కృష్ణవేణి, ఆశాలు పద్మ, సంధ్య, నాగమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బంజారా సేవా సమితి స్కూల్‌లో అదనపు తరగతులు ప్రారంభం



**ఇల్లెందు , మహా:** సింగరేణి సంస్థ చైర్మన్ బలరాం నాయక్ ఆదేశాల మేరకు ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ వి. కృష్ణయ్య గార్ల లోని బంజారా సేవ సమితి స్కూల్ లోని అదనంగా నిర్మించిన తరగతి గదులను ఓపెన్ చేసినారు. ఈసంద ర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతు విద్యార్థులు మంచిగా చదువుకొని స్కూల్ కి ఊరికి మరియు రాష్ట్రానికి మంచి పేరు తేవాలని తెలిపారు. అనంతరం విద్యార్థుల స్పీచ్ లు వాళ్ళ మైదాశక్తిని గమనించారు. ఈ కార్యక్రమంలో నూతన డీజీఎం పర్సనల్ తుకారం డీజీఎం సివిల్ రవికుమార్ ఇ ఇ సివిల్ వెంకటేశం, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ అజయ్, జోగిరం తేజావత్, భానోత్ సేన, మరియు బంజారా సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు

## ఆర్టీసీ బస్సు సిమెంట్ ట్యాంకర్ లారీ ఢీ

**కామేపల్లి ,మహా:** ఆర్టీసీ బస్సు సిమెంటు లారీ ట్యాంకర్ ఢీకొని ప్రయాణికులకు గాయాలైన సంఘటన మండల పరిధిలోని మర్రిగూడెం గ్రామ శివారు ఇల్లందు బిఖమ్మం ప్రధాన రహదారిపై శనివారం చోటుచేసుకుంది. కామేపల్లి పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం నుండి ఆర్టీసీ ఎక్స్ ప్రెస్ బస్సు డ్రైవర్ పృధ్వి ప్రయాణికులతో ఇల్లందువైపు వెళుతుండగా పాల్వంచ నుండి కోదాడ వెళ్తున్న సిమెంట్ ట్యాంకర్ లారీ డ్రైవర్ అతివేగం, ఆజాగ్రత్తతో మర్రి గూడెం గ్రామ శివారు మూలమలుపు వద్ద ఆర్టీసీ బస్సును ఢీకొనడంతో బస్సు రోడ్డుకి అడ్డంగా ఆగి నిలిచిపోవడంతో ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. బస్సు పల్టీ కొట్టినట్లయితే భారీ ప్రమాదం జరిగి ఉండేది. ట్యాంకర్ డ్రైవర్ క్యాబిన్లో ఇరుక్కొని ఉండటంతో ట్రాక్టర్ సహాయంతో బయటికి తీశారు. అనంతరం లారీ డ్రైవర్ ను, బస్సు డ్రైవర్ ను గాయపడ్డ ప్రయాణికులను 108 వాహనాల ద్వారా ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. విషయం తెలుసుకున్న కామేపల్లి ఎస్సై సాయికుమార్ తన సిబ్బంది సాయంతో రోడ్డుపై ఉన్న బస్సును పక్కకు తీపించి ట్రాఫిక్ ను నివారించారు. ఆర్టీసీ డ్రైవర్ పృథ్వి ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విలేకరులకు తెలిపారు. బస్సులో కండక్టర్ తో పాటు 17 మంది ప్రయాణికులు ఉండగా వారిలో 11 మందికి స్వల్ప గాయాలు అయినట్లు తెలిపారు.



# రైతు రక్షణ పర్యావరణ హితమే

### తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు



**ఖమ్మం సిటీ, మహా:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించే నూతన విత్తన చట్టం రైతులు రక్షణ పర్యావరణ హితం ప్రధాన లక్ష్యం గా ఉండాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు.

శనివారం ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో రాష్ట్ర విత్తన చట్టం ముసాయిదా పై అభిప్రాయ సేకరణ సభ నిర్వహించారు. కార్యక్రమంలో తెలంగాణ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అవినాష్ రెడ్డి, సభ్యులు భూమి సునీల్, రాంరెడ్డి గోపాల్ రెడ్డి, అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి, నల్లమల వెంకటేశ్వరరావు జిల్లా వ్యవసాయ అధికారులు పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం దేశం లోనే విత్తన భాండాగారం ఉందని కానీ కంపెనీలకు విత్తనోత్పత్తి చేస్తున్న రైతులకు రక్షణ లేదు అన్నారు తెలంగాణ రాష్ట్రంలో ఒక కోటి 25 లక్షల ఎకరాల్లో పంటలు సాగవుతా ఉంటే 20 లక్షల క్వింటాలు విత్తనాలు అవసరం ఉన్నాయని తెలంగాణ రాష్ట్ర అవసరాలకు మించి విత్తనాలు తయారీ ఉత్పత్తి తెలంగాణ రాష్ట్రంలో జరుగుతుందని అన్నారు అనేక సంవత్సరాల నుంచి సమగ్ర విత్తన చట్టం లేకపోవడం మూలంగా లక్షల ఎకరాల్లో పంటలు నకిలీ విత్తనాల వల్ల దెబ్బతిని రైతులు పెద్ద ఎత్తున నష్టపోతున్నారని నకిలీ విత్తనాలు నియంత్రణ కోసం సమగ్ర విత్తన చట్టం రూపొందించాలని అన్నారు ఒకనాడు రైతు తన పంట ఉత్పత్తి నుంచి విత్తనాలు తయారీ నుంచి 1990 వరకు ప్రభుత్వాలు విత్తనాలపై ఆధారపడి వ్యవసాయం ముందుకు సాగితే 1991 తర్వాత బౌల్ జాతి కంపెనీల ప్రవేశంతో విత్తనాలు తయారీ మొత్తం కార్పొరేట్ చేతుల్లోకి వెళ్లిందని రైతులు నష్టపోతే నష్టపరిహారం పొందే అవకాశం కూడా లేకుండా పోయిందన్నారు ప్రభుత్వాలు నకిలీ విత్తనాలు విక్రయదారులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని పిడి యాక్ట్ నమోదు చేస్తామని ప్రకటించడమే తప్ప ఆచరణలో కఠిన నిబంధనలు లేవని గత పది సంవత్సరాల కాలంలో 991 కల్తీ విత్తనాల కేసులు నమోదైతే ఎంతమంది మీద పీడి యాక్ట్ నమోతు యిందో వివరాలు కూడా లేవని అన్నారు తెలంగాణ రాష్ట్రాన్ని సీడ్ బౌల్ ఆఫ్ ఇండియా గా పేరు రావాలంటే విత్తనోత్పత్తి రైతులు నష్టపోకుండా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకోవాలని కోరారు రైతుల ప్రయోజనాలు పర్యావరణం నూతన విత్తన చట్టం రూపొందాలని చట్టం ఎంత పకడ్బందీగా రూపొందించిన అమలు చేసే అధికారులు నిర్లక్ష్యంతో నీరుగారి పోతుందని నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులు ఫిర్యాదు చేస్తే పోలీస్ శాఖ , వ్యవసాయ శాఖ ఫిర్యాదులు కూడా స్వీకరించడం లేదని కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు ఆహార పంటలు వాణిజ్య పంటలతో పాటు ఉద్యానవన శాఖ పరిధిలోని పంటలను కూడా సమగ్ర విత్తన విధానంలో భాగం చేయాలని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పామాయిల్ తోటల్లో వస్తున్న ఆఫ్ టైం మొక్కలు రైతులు ఆదాయాల గండికోడుతున్నాయని అన్నారు , మొక్కజొన్న విత్తన కంపెనీలు తమ ఎజెంట్ లు ద్వారా ఇష్టానుసారం వ్యవహరిస్తు రైతులకు డబ్బులు చెల్లించకుండా మోసపూరిత చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు నకిలీ విత్తనాల సమస్య తలెత్తినప్పుడు వ్యవసాయ శాఖ తక్షణమే స్పందించి సకాలంలో కల్తీ నిర్ధారణ చేయాలని రైతు నష్టపోయిన ఆదాయాన్ని పరిగణలోకి తీసుకొని నష్టపరిహారాన్ని తక్షణమే అందించే విధంగా జిల్లా కలెక్టర్ చైర్మన్గా కమిటీ ఉండాలని సివిల్ కోర్టులు వినియోగదారాల ఫోరం అధిక సమయం వల్ల రైతులు సకాలంలో న్యాయం పొందలేకపోతున్నారని ఫాస్ట్ ట్రాక్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు జాతి కంపెనీల నుంచి రైతులను రక్షించేందుకు కఠినమైన చట్టాలు ఉండాలని అందుకు తెలంగాణ ప్రభుత్వం రూపొందిస్తున్న నూతన విత్తనసట్టం దోహదపడాలని కోరారు ,ఈ కార్యక్రమంలో వివిధ రైతు సంఘాల ప్రతినిధులు, వ్యవసాయ అధికారులు, విత్తన డీలర్లు తోపాటు రైతులు వడ్లమూడి మధు, యనమద్ది రామకృష్ణ, పాశంగులపాటి చలపతిరావు,బేగ్ రోషన్, రాజేష్ , ఇమ్మడి గోపాలరావు పాల్గొన్నారు

## పెరిగిన పెంకు కార్మికుల వేతనాలు

**ఇల్లెందు , మహా:** 2025 సంవత్సరం పెంకు కార్మికుల వేతనాలు (13-6-2 025న) మహబూబాబాద్ ఏ ఎల్ ఓ సమక్షంలో తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్టియు)ప్రతినిధులకు,యజమానులకు మధ్య జరిగిన చర్చలలో పెంకు కార్మికుల వేతనాలు పెంచుకోవడం జరిగింది.గత ఆరు నెలలుగా యజమానులు మొండిగా వ్యవహరిస్తూ పెంకు కార్మికుల వేతనాలు పెంచకుండా కాలయాపన చేసుకుంటూ వస్తున్న క్రమంలో యూనియన్ గా సమ్మె నోటీస్ యజమాను లకు ఇవ్వడంతో లేబర్ ఆఫీసర్ కలుగ చేసుకొని తను మధ్య వర్తిగా ఉండి పెంకు కార్మికుల వేతన వొప్పంద చర్చలు జరపడం జరిగింది.ఈ వేతన వొప్పంద చర్చలలో కాంట్రాక్టు వర్కుకి సంభందించి గత రేట్ల పైన అదనంగా లోన పనులకి 4శాతం,బయట పనులకి5శాతం, పెంచుకోవడం జరిగింది.అదే విధంగా రోజువారీ కూలీ రేట్ల పై అదనంగా 10 రూపాయలు పెంచుకోవడంజరిగింది. గుమస్తాల జీతాలు ప్రస్తుతం ఉన్న నెలవారీ జీతంపె 400రూపాయలుఅదనంగాపెంచుకోవడంజరిగింది.ఈవేతన ఒప్పందం 2025జనవరి నుండి 2026జూన్ వరకు అమలులో ఉంటుంది.గత అగ్రిమెంట్‌లో వ్రాసుకున్న ప్రకారంగా హక్కులు, సదుపాయాలు యదావిధిగా ఉంటాయి.

# రైతు నేస్తం కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 14 (మహా):** ఈ నెల 16 సోమవారం జరుగు రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి రైతులతో ముఖాముఖి మాట్లాడుతారని, ఈ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. సోమవారం నిర్వహించి రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా సాయంత్రం నాలుగు గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతులతో ముఖాముఖి మాట్లాడునున్న నేపథ్యంలో కార్యక్రమ ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో శనివారం కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్న 58 రైతువేదికలలో రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. సోమవారం అన్ని రైతు వేదికలను పండుగ వాతావరణం లో మామిడి తోరణాలు, రంగవల్లులతో అలంకరించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం రెండున్నర గంటలకే రైతు వేదిక వద్దకు రైతులు చేరుకునేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఆడియో మరియు వీడియోలో ఎటువంటి సాంకేతిక లోపాలు తలెత్తకుండా సరిచూసుకోవాలని ఏవైనా సమస్యలు ఉంటే రేపటిలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. రైతు వేదికలకు విచ్చేసే రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. మహిళా రైతులు కూడా పెద్ద ఎత్తున హాజరు అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులకు ఆహ్వానాలను పలకాలని అధికారులకు సూచించారు. ప్రతి రైతు వేదికలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ మరియు మండల స్థాయిలో ఎంత మంది రైతులకు ఎంత మొత్తంలో రైతు భరోసా జమ అవుతున్నదో వివరాలను అందుబాటులో ఉంచాలన్నారు. రైతు వేదికలకు పెద్ద ఎత్తున రైతులు హాజరవుతారు కాబట్టి, రైతు వేదికల వెలుపల ఏబిసిడి డ్రైవ్ పై అవగాహన కల్పించే విధంగా స్టాల్స్ ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రైతు నేస్తం కార్యక్రమానికి రైతు వేదిక పరిధిలో మునగ సాగు చేపట్టి లబ్ధి చేకూరిన రైతులను ఆహ్వానించి వారి ద్వారా ఇతర రైతులకు మునగ సాగు ద్వారా వచ్చే లాభాలపై అవగాహన కల్పించాలన్నారు. రైతు నేస్తం కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏపీఎంలు కూడా హాజరు కావాలని, దాని ద్వారా వారు మహిళా సమైక్య సభ్యులకు అజోల్ల పెంపకం, బయోచార్ తయారీ, చేపల పెంపకం తదితర వాటిపై సభ్యులకు అవగాహన కల్పించడం ద్వారా వారు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని కలెక్టర్ సూచించారు. ఇంకుడు గుంతల నిర్మాణంలో దేశం మొత్తం జిల్లా వైపు చూస్తుందని దీనికి సహకరించిన ప్రతి అధికారి, ఉద్యోగస్తులను కలెక్టర్ అభినందించారు. రానున్న వర్షాకాలంలో ఎక్కడైతే వర్షం నీరు నిలుస్తుందో అక్కడ వెంటనే ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు.

# లోక్ అదాలత్ లో రాజీ పడితే ఇరు వర్గాలు గెలిచినట్లే




**ఇల్లెందు , మహా:** స్థానిక ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణంలో శనివారం జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఇల్లందు మండల న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూమాట్లాడుతూ లోక్ అదాలత్ లో ముఖ్యంగా కక్షిదారులు క్షణికావేశంలో పెట్టుకున్న పోలీస్ కేసులు రాజిపడదగిన, మనోవర్తి , గృహింస , చెక్ బౌన్స్ , ప్రామిసరీ నోటు కేసులు ఇట్టి కేసులలో ఇరువర్గాలు కోర్టుకు వచ్చి రాజికుదుర్చుకున్నట్లైతే ఇరురవర్గాలు గెలిచినట్లే అవుతుంది. తద్వారాఎంతో విలువైన కాలాన్ని, డబ్బును ఆదా చేసుకోవచ్చునని, అంతేకాకుండా ఒకసారి లోక్ అదాలత్ లోరాజీ పడినట్ల యితే పైకోర్టుకువెళ్లి అప్పిల్ అవకాశం ఉండదని. కక్షిదా రులు గ్రామస్థాయిలో పెద్దమనుషుల సమక్షంలో రాజి చేసుకున్న కేసులలో వారు చేసే అగ్రిమెంట్లకు చట్టబద్ధత ఉండదని. కోర్టు వచ్చి లోక్ అదాలత్ ద్వారా రాజీ పడినట్లయితే చట్టబద్ధత ఉంటుందని , కక్షిదారులు పంతాలకు పోకుండ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోగలరని తెలిపినారు. అనంతరం ఇల్లందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జడ్జి గారి చేతుల మీదుగా కక్షిదారులకు మొక్కలు పంపిణీ చేసి విధిగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో జడ్జి తో పాటు ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కే. ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తిక్, సీనియర్ న్యాయవాదులు పెద్దూరి వెంకట నరసయ్య, పప్పుల గోపీనాథ్ దంతాల ఆనంద్, ఎస్, వెంకటేశ్వర్లు జూనియర్ న్యాయవా దులు,పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది ,బ్యాంకు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జూలై 9 న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయండి

**ఇల్లెందు, మహా:** కేంద్ర లో అధికారం లోఉన్న బీజేపీ ఎన్ డీ ఏ ప్రభుత్వం కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నదని కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా చేసే విధంగా కార్పొరేట్ శక్తులకు ఆకులంగా పనిచేస్తున్నదని అందులో భాగంగా కార్మికులు 1886నుండి1990 వరకూ ప్రభుత్వాలు, యాజమాన్యాల తో పోరాడి తేచ్చుకున్న 44చట్టాలను నిర్వీర్యం చేస్తూ 29 చట్టాల స్థానే నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చిందని దానికి వ్యతిరేకంగా శ్రామిక వర్గాలు ఐక్యమై ప్రభుత్వం మెడలు వంచి తమ చట్టాలు పునరుద్ధరించు కోవాలని సిఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి పిలుపు నిచ్చారు. శనివారం ఏలూరి భవన్ లో జరిగిన సిఐటీయూ ఇల్లందు మండల కమిటీ సమావేశం కల్లేపల్లి మరియా అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గతనెల 20 న జరగవలసిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె దేశ సంక్లిష్ట పరిస్థితుల నేపథ్యంలో జూలై 9కి వాయిదా పడిందని ఈ సమ్మె రాజకీయ పరిణామాలలో మార్పులు తెచ్చే చరిత్రాత్మ సమ్మె అని ఈ సమ్మెకు రైతు, వ్యవసాయ కార్మికులు సంపూర్ణంగా మద్దతు నిస్తూ గ్రామీణ హర్తాళ్ కు పిలుపు నిచ్చాయని ఆయన అన్నారు. తాళ్లూరి కృష్ణ మాట్లాడుతూ గ్రామ గ్రామాన కార్మిక పని ప్రదేశాలు నివాస ప్రాంతాల్లో విరివిగా సమ్మె ప్రచారం చేయాలని కోరారు ఈ కార్యక్రమం లో ఈసం వెంకటమ్మ,సుల్తానా, చీమలరమణ,ఫాతిమా,ఉమాదేవి, ఈసం రాధ,చంద్రకళ, మహమూద్, కటకం రాజయ్య,భద్రు,రమేష్, నజీర్ లక్ష్మణ్రావు,హుస్సేన్,బోయిన పద్మ,రాజ శేఖర్,తదితరులు పాల్గొన్నారు.




# మున్సిపల్ కార్మికుల జీతాలు ప్రభుత్వమే చెల్లించాలి




**ఇల్లెందు , మహా:** తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్, టి యు సి ఐ (అనుబంధం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సమావేశం మిట్టపల్లి రాజేందర్ అధ్యక్షతనఎల్లన్న భవనంలో శనివారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వేముల గురునాథం అధ్యక్షులు మిట్టపల్లి రాజేందర్ పాల్గొని మాట్లాడుతూ, ఈనెల 21 22 తేదీలలో నిజామాబా దులో జరుగు టి యు సి ఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో 20 మున్సిపాలిటీలలో 96 శాతం పాపర్టీ ట్యాక్సీ వసూలు చేసిన జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఉన్నదన్నారు. అధికారులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని వారన్నారు. మున్సిపాలిటీ ఆదాయాన్ని ప్రభుత్వమే తీసుకుని నేరుగా మున్సిపల్ కార్మికుల జీతాలు ప్రభుత్వమే ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయంపై ప్రభుత్వ ఉన్నతాధికారులు ప్రజాప్రతి నిధులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోవాలన్నారు. దీని మూలాన ప్రభుత్వా ఆదాయం మీధా ప్రభావం ఉండదన్నారు. మున్సిపాలిటీలలో ప్రజలు వ్యాపారులు, చెల్లించే ఇంటి, నీటి పన్నులు కమర్షియల్ ట్యాక్సీ ఎంక్రోచ్మెంట్ టాక్సీలు తదితర ప్రభుత్వం తీసుకోవాలని కోరారు. ఇప్పటికే మణుగూరు ఇల్లందు, పాల్వంచ, తదితర మున్సిపాలిటీలలో అధికారులు ఈ జీతాల సమస్య మీదనే వారు ఇబ్బందులు పడుతున్నారు. స్వేచ్ఛగా పనిచేసే అవకాశం లేకుండా ఉంటుందన్నారు. ఈనెల 21, 22 తేదీలలో నిజామాబాదులో జరుగు టి యు సి ఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని మున్సిపల్ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో, టి యు సి ఐ ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెలవెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి మహేష్ రాష్ట్ర కమిటీ సభ్యులు భూలక్ష్మి కుమార్ జిల్లా కమిటీ సభ్యులు, బోయబోతుల వెంకటేశ్వర్లు, సదా, షేక్ రఫీ బండి రాజమ్మ పాల్గొన్నారు.

# నిత్య అన్వేషుడే కమ్యూనిస్టు




**ఇల్లెందు, మహా:** ప్రజాసమస్యలను అన్వేషిస్తూ వాటిని పరిష్కరించువరకు నిత్యం పనిచేసేవాడే కమ్యూనిస్టు వాది అని సిపిఎం మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ కుమార్ అన్నారు.పార్టీ సీనియర్ నాయకుడు 15 వ. వార్డ్ వాసి అమరజీవి రాంప్రసాద్ బయ్యా10వ వర్ధంతి ని పురస్కరించుకొని పార్టీ కార్యాలయం నందు ఆయన చిత్రపటానికి సీఐటీయూ నాయకులు ఎండీ అబ్బాస్ పూలవేసి నివాళులు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ తొలితరం నాయకులతో పార్టీ ఉద్యమం కోసం చివరి వరకు పోరాడిన మంచి కార్యకర్త రాంప్రసాద్ బయ్యా అని అలాంటి కార్యకర్త భౌతికంగా లేనప్పటికి ఆయన పార్టీకి చేసిన సేవ మార్వాలేనిదని ఆయనను కొనియాడారు. ఈకార్యక్రమములో పార్టీ నాయకులు తాల్లూరి కృష్ణ, మన్యం మోహన్ రావు, కోడెం బోస్, వజ్జ సురేష్, రామ్ బరోస్,వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసమే అభివృద్ధి పనులు

## పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**అశ్వాపురం, మహా:** అశ్వాపురం మండలంలో కోటి రూపాయల విలువగల సీసీ రోడ్లను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం ప్రారంభించారు. ఎంఎన్ఆర్ఇజిఎస్ 2024-25 గ్రాంట్ క్రింద మొత్తం రూ.2.65 కోట్లతో చేపట్టిన సీసీ రోడ్లల్లో భాగంగా, ఈరోజు రూ.1 కోట్ల పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "మండలంలోని అన్ని గ్రామాల్లో దశల వారీగా సీసీ రోడ్లను నిర్మిస్తాం. రాష్ట్రంలో ఆర్థిక పరిమితులు ఉన్నా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే దిశగా ప్రభుత్వం పని చేస్తోంది," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి ముత్యాల రావు, పంచాయతీ రాజ్ ఇంజినీర్ వెంకటేశ్వర్లు, ఏఈ చారీ, కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ



**చింతకాని,జూన్14(మహా):** చింతకాని మండలం చిన్నమండవ గ్రామంలో సిపిఐ గ్రామ కమిటీ మాజీ సర్పంచ్ పర్చ రామచంద్రరావు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. మండల నాయకుల జమ్ముల జితేందర్ రెడ్డి, పావులూరి మల్లికార్జునరావు ఆధ్వర్యంలో గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది .ఈ సమావేశానికి ముఖ్య అతిది రాష్ట్ర నాయకులు మండల ఇన్చార్జి జమ్ముల జితేందర్ రెడ్డి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల సమావేశం లచ్చగూడెం గ్రామంలో 16వ తారీఖున నిర్వహించడం జరుగుతుందని , ఈ సమావేశానికి ప్రతి ఒక్క సిపిఐ కార్యకర్త పాల్గొనాలని పిలుపునిచ్చారు. రానున్న పంచాయతీ ఎన్నికల్లో సిపిఐ పార్టీని బలోపేతం చేయాలని కోరారు , సిపిఐ పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకున్న ఆ నిర్ణయానికి కట్టుబడి ఉండాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సమావేశంలో సిపిఐ పార్టీ గ్రామ అధ్యక్షుడిగా గుండ్ల నాగరాజు గ్రామ ఉపాధ్యక్షులు తుపాకుల లక్ష్మీ నారాయణ ఎనుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ సర్పంచ్ పర్చ రామచంద్రరావు ,మాజీ ఎంపీటీసీ ,రాచకొండ అంజయ్య, సహాయక కార్యదర్శి గుండ్ల బేబీ రాణి , పట్టా సుధాకర్ పాల్గొన్నారు.

# ప్రతీ అడుగు పచ్చదనం చేయాలి

## అన్ని ఏరియాల జనరల్ మేనేజర్ల సమావేశంలో సింగరేణి సీ ఎం డీ ఎన్. బలరాం

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 14 (మహా):** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా సింగరేణి సంస్థ "ప్రతీ అడుగు పచ్చదనం" నినాదంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపడుతుందని, దీనిలో అడాది వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా 675 హెక్టార్లలో 45 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, దీనిని విజయవంతం చేయడం కోసం ప్రతీ ఒక్కరూ తమకు సాధ్యమైనన్ని మొక్కలు నాటే విధంగా చొరవ చూపాలని కోరారు. "నీటి బిందువు జలసింధువు" కార్యక్రధికారులు, ఉద్యోగులు, స్థానికులు అందరూ పాల్గొనేలా ప్రత్యేక చొరవ చూపాలని సింగరేణి సంస్థ సీఎండీ ఎన్. బలరాం ఆదేశించారు. శనివారం ఉదయం ఆయన సంస్థ డైరెక్టర్లు, అన్ని ఏరియాల్లోని జనరల్ మేనేజర్లతో వివిధ అంశాల పైన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ ఏఏమ్‌లో భాగంగా మొత్తం 62 మినీ చెరువుల నిర్మాణంలో ఇప్పటికే 60 చెరువులు పూర్తవడం సంతోషకరమని, మిగిలిన చెరువులు కూడా మరో వారం లోపు పూర్తి చేయాలన్నారు. సింగరేణి వ్యాప్తంగా సమీప గ్రామాల్లో 43 చెరువుల్లో మట్టి పూడికలు తీయాలని నిర్ణయించామని, వీటిలో ఇప్పటికి కేవలం నాలుగు మాత్రమే పూర్తయ్యాయి. కనుక మిగిలినవి త్వరగా



పూర్తి చేయడానికి ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వినియోగదారులకు నాణ్యమైన బొగ్గు అందించడం కోసం ఇకపై సింగరేణి సంస్థ నుండి జి 14, జి 15 గ్రేడు గల బొగ్గు రవాణాను పూర్తిగా నిలిపివేయాలని, దానికి బదులు జి 13 గ్రేడ్ బొగ్గును సరఫరా చేయటానికి తగు ఏర్పాటు చేయాలని జనరల్ మేనేజర్లను ఆదేశించారు. చిన్న తరహా పరిశ్రమల వారు తమకు కావలసిన తక్కువ మోతాదు బొగ్గును సింగరేణి ఏరియాలకు వచ్చి తీసుకువెళ్లడం అంత వెసులుబాటు కావడం లేదని గమనించబడిందని, వీరి సౌకర్యం కోసం హైదరాబాదుకు సమీపంలో ఒక బొగ్గు విక్రయ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి గల అవకాశాలను పరిశీలించాలని సంబంధిత అధికారులని ఆదేశించారు. భూపాలపల్లి ఏరియాలోని భూగర్భ గనులలో సాండ్ స్టోయింగ్ కోసం గోదావరి నది నుండి ఇసుక సేకరణకు గాను వెంటనే క్వారీ ఏర్పాటుకు అనుమతులు సాధించాలన్నారు.
ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ ఈ అండ్ ఎం డి. సత్యనారాయణ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి. సూర్యనారాయణ, డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్ కె. వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం సుభాని, జనరల్ మేనేజర్ సి పి పి ఏ. మనోహర్, జనరల్ మేనేజర్ మార్కెటింగ్ ఎన్.వి. రాజశేఖర్ రావు, కార్పోరేట్ నుండి వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు, ఏరియాల్లోని జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

# సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేసేందుకు కుట్ర

**ఖమ్మం సిటీ, మహా:** భవన నిర్మాణ కార్మికుల కోసం ఏర్పాటు చేసిన సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందని తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘం (ఏఐటియుసి) ఖమ్మం జిల్లా అధ్యక్షులు గాదె - లక్ష్మి నారాయణ ఆరోపించారు. శనివారం ఖమ్మంలో కూలీల అడ్డా వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో గాదె లక్ష్మి నారాయణ మాట్లాడుతూ 1996లో భవన నిర్మాణ కార్మికుల కోసం తీసుకు వచ్చిన సంక్షేమ బోర్డును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇన్సూరెన్స్ కంపెనీలకు దారాదత్తం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయన్నారు. దీని వల్ల కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ఏఐటియుసి పోరాటం వల్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడంతో పాటు ప్రమాదవశాత్తు కార్మికులు మరణిస్తే రూ. 6 లక్షలకు -నుంచి రూ.8 లక్షలకు పరిహారాన్ని పెంచారన్నారు. ఇన్సూరెన్స్ కంపెనీలకు సంక్షేమ బోర్డును అప్పగిస్తే కార్మిక శాఖకు -ఎటువంటి సంబంధం ఉండదన్నారు. సంక్షేమ నిధులను కార్మికులకు కాకుండా ఇన్సూరెన్స్ కంపెనీలకు కట్టబెడుతున్నారన్నారు.. భవిష్యత్తు కార్మిక చట్టాలు లేకుండా చేసే




ప్రమాదం ఉందన్నారు. సంక్షేమ బోర్డు పరిరక్షణ కోసం ఈనెల 17న హైదరాబాద్ కార్మిక శాఖ కార్యాలయం నందు జరుగు మహాధర్నాలో ఖమ్మం నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గొడ్డగొర్ల శ్రీను, జిల్లా కోశాధికారి మూలగుండ్ల గోపీనాథ్, జిల్లా నాయకులు శ్రీను, ఈసారపు వెంకటేశ్వర్లు, సాధు నాగరాజు, లక్ష్మయ్య, సుధాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.



# ‘వికసిత్ భారత్’ సంకల్పంతో బీజేపీ ప్రజాసేవలో ముందంజ

- దేశ అభివృద్ధిలో ప్రధాని మోదీ నాయకత్వం విశిష్టం
- ప్రతి వర్గానికి న్యాయం .. కేంద్ర పాలన లక్ష్యం
- రికార్డు స్థాయిలో సంక్షేమ పథకాలు అమలు
- భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు

**నేలకొండపల్లి, మహా:** దేశ అభివృద్ధిలో బీజేపీ ప్రభుత్వం తీసుకుంటున్న కీలక నిర్ణయాలు, ‘వికసిత్ భారత్’ లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశం వేగంగా ముందుకు సాగుతోందని భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు తెలిపారు. శనివారం నాడు నెలకొండపల్లి మండలంలో నిర్వహించిన వికసిత్ భారత్’ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా నెల్లూరు కోటేశ్వరరావు మాట్లాడుతూ, దేశ అభివృద్ధి కోసం కేంద్రం తీసుకున్న నిర్ణయాలు ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందుతున్నాయని, సేవే లక్ష్యంగా బీజేపీ పనిచేస్తోందని వివరించారు. దేశానికి మరింత శక్తి చేకూర్చే విధంగా ‘వికసిత్ భారత్’ కోసం కేంద్రం తీసుకుంటున్న చర్యలు ప్రతిఫలిస్తున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంతరిక్ష రంగంలో భారత్ ఘనతలు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందుతున్నాయని, ఒకే రాకెట్ ద్వారా 104 ఉపగ్రహాలు ప్రయోగించి ప్రపంచ రికార్డు సాధించిన ఘనత ఇస్రోకి దక్కిందన్నారు. అలాగే దేశంలో మొట్టమొదటి ప్రైవేట్ రాకెట్ అయిన విక్రం ఎస్ ప్రయోగం దేశ సాంకేతిక నైపుణ్యాన్ని ప్రపంచానికి చాటిందని పేర్కొన్నారు. డిజిటల్ ఇండియా ద్వారా లబ్ధిదారుల ఖాతాలకు నేరుగా నిధులు జమయ్యేలా డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. ఈ పథకం ద్వారా ఇప్పటి వరకు 744 లక్షల కోట్ల రూపాయలు నేరుగా లబ్ధిదారులకు చేరినట్టు పేర్కొన్నారు. దీనివల్ల మధ్యవర్తిత్వం తొలగిపోయి, దాదాపు 23 లక్షల కోట్ల రూపాయల నిధుల దుర్వినియోగాన్ని అడ్డుకున్నామని వివరించారు. అలాగే, దేశం మొత్తం 5జీ నెట్‌వర్క్‌తో కనెక్ట్ అయిందని, 99.6% జిల్లాల్లో 5జీ సేవలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ఇది భారత్‌ను టెక్నాలజీలో శక్తిగా నిలిపే మరో ఘట్టమని పేర్కొన్నారు. అయోధ్య రామమందిరం నిర్మాణం దేశ హిందూ సంస్కృతికి పునరుజ్జీవనం తెచ్చిందని, కాశీ విశ్వనాథ్ కారిడార్, మహాకాళ్ లోక్ ప్రాజెక్టులతో భక్తి, సాంస్కృతిక ఆధ్యాత్మికతకు కొత్త దిశలు తెరవబడ్డాయని అన్నారు. ఈశాన్య రాష్ట్రాల్లో తిరుగుబాట్లకు ముగింపు పలికే విధంగా శాంతి పరిరక్షణ చర్యలు తీసుకున్నామని, ఆఫ్స్పా చట్టాన్ని 75% ప్రాంతాల్లో ఉపసంహరించామని, ప్రాంతీయ స్థాయిలో శాంతిని నెలకొల్పామని అన్నారు.



## మధిరలో జాతీయ మెగా లోక్ అదాలత్ విజయవంతం

**మధిర, మహా:** శనివారం మధిర కోర్టులలో నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమం విజయవంతమైంది. మధిర ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి ఎన్.ప్రశాంతి పరిధిలో 289కేసులు పరిష్కారం కాగా, 1,32,900జరిమానాలు గా విధించారు .అదేవిధంగా అదనపు జూనియర్ సివిల్ జడ్జి దీప్తి వేముల పరిధిలో 240 కేసులు పరిష్కారం కాగా 3,86,800జరిమానా విధించారు .ఈ సందర్భంగా న్యాయమూర్తి ముద్దాయిలకు విధించిన జరిమానాల్లో నుండి కొంత మొత్తాన్ని బాధితులకు అందేలాగా ఏర్పాటు చేశారు .ఈ విషయమై భాదితులు ,న్యాయవాదులు పోలీసులు హర్షం వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యఅతిథిగా ల్ జడ్జి ఎన్.ప్రశాంతి మాట్లాడుతూ, కక్షిదారులు క్షణికావేశంలో చేసినటువంటి నేరాలలో పునరాలోచన చేసి రాజీపడటం వల్ల ఇరుపక్షాలు న్యాయం పొందినట్టు అవుతుందని, అనవసరపు పట్టింపులకు పోయి కేసులను జఠిలం చేసుకోవద్దని కోరారు. అనంతరం ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి దీప్తివేముల మాట్లాడుతూ భాదితులు ,ముద్దాయిలు ఒక అవగాహనకి వచ్చి రాజీ పడినట్లయితే అది రాజమార్గం అవుతుందని ,రాజీ పడడం అంటే ఓడిపోవడం కాదని అన్నారు.ఈ సందర్భంగా క్రిమినల్ కేసులలో విధించే జరిమానాలో కొంత మొత్తాన్ని బాధితులకు అందజేసే విధంగా అవార్డులు తయారుచేసి బాధితులకు అందజేయడం కొత్త వరవడి ని సృష్టించింది .దీని వల్ల బాధితులకు ఎంతో కొంత న్యాయం చేసినట్లు అవుతుందని న్యాయమూర్తులు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి ఎం. అబ్రహాం,బార్ అసోసియేషన్ అధ్యక్షులు పుల్లారావు,ఏపీపీజే భద్రయ్య, మధిర పట్టణ సిఐ దోమల రమేష్ ,ఎస్సై చంద్రశేఖర్ ,బ్యాంక్ అధికారులు పోలీస్ సిబ్బంది ,కోర్టు సిబ్బందితో పాటు న్యాయవాదులు పాల్గొన్నారు.

# మర్యాద పూర్వక భేటీల్లో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం, మహా:** ఖమ్మం జిల్లా నూతన కలెక్టర్ శ్రీ అనుదీప్ దురిశెట్టి శనివారం హైదరాబాద్‌లో రాష్ట్ర ప్రముఖ నేతలతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. రాష్ట్రపరిషత్ అధికారులతో సమన్వయం, పరస్పర సంబంధాల మెరుగుదల, అభివృద్ధి కార్యక్రమాలపై సానుకూలత అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో పలు ముఖ్య నేతలను కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రగతి భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పూల బొకే అందించి తన వినమ్రతను చాటారు. అంతేకాక, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార , పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని కూడా హైదరాబాద్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ దురిశెట్టి మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలుపుతూ పరస్పరాభినందనలు చేసుకున్నారు. ఇక రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత-జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని బంజారాహిల్స్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో సాగు, మార్కెటింగ్ మౌలిక సదుపాయాలపై సమీక్షల పట్ల ఆయన ప్రాధాన్యతను తెలిపారు.







## ఒక్క విద్యార్థితో నడిచిన పాఠశాలకు పూర్వవైభవం



**వైరా, మహా:** ఖమ్మం జిల్లా వైరా మండలం నారపనేనిపల్లి గ్రామంలో గత సంవత్సరం కేవలం ఒక్క విద్యార్థిని మాత్రమే ఉండడంతో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మూతపడే అంచునకు చేరింది. కానీ విద్యార్థిని తల్లిదండ్రుల అసాధారణ నిబద్ధత, మీడియా వేదికగా వారు వదిలిపెట్టని పోరాటం, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలపై స్పందించిన జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ చొరవతో స్కూల్‌కు కొత్త శ్వాస లభించింది. పాఠశాల గోడలపై విద్యార్థులకు స్ఫూర్తినిచ్చే బొమ్మలు, బడిలో కార్పొరేట్ స్థాయిలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం, సోలార్ ఫెన్సింగ్, మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యం వంటి వసతులతో పాఠశాల రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. ఇదే ఊరిలో ఓ విద్యార్థిని గత ఏడాది నాలుగవ తరగతి చదువుకుంది. ఇప్పుడు అదే విద్యార్థిని బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రకటించి, ఆమె బొమ్మను గోడపై చిత్రించటం విశేషం. పాఠశాల పునరుద్ధరణలో ముఖ్యపాత్ర వహించిన జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్, ప్రభుత్వ పాఠశాలలను మూసివేయకూడదని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన స్పష్టమైన ఆదేశాల నేపథ్యంగా నారపనేనిపల్లిని ఎంపిక చేశారు. గ్రామ ప్రజల మద్దతుతో పాఠశాల రూపుమారింది. మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు కలిసి బడిబాట కార్యక్రమం ద్వారా ఇంటింటికీ వెళ్లి పిల్లలను స్కూల్‌కి చేర్చే కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఫలితంగా కొత్తగా 12 మంది విద్యార్థులు చేరారు. గతేడాది స్కూల్లో ఒక్కతానే చదువుకున్న చిన్నారి ప్రస్తుతం అదే పాఠశాల ప్రచార ముఖంగా నిలవడం అరుదైన ఘట్టం. "ప్రైవేట్ స్కూల్ల కంటే మా ప్రభుత్వ బడి ఉత్తమం. కలెక్టర్ సార్ వల్ల స్కూల్‌కి పుడమిని మించిన వాతావరణం వచ్చింది. ఇప్పుడు తోటి స్నేహితులతో కలిసి చదవగలగటం ఆనందంగా ఉంది" అని ఆమె హర్షం వ్యక్తం చేసింది. ఈ చిన్నారి మాటలు ప్రభుత్వ పాఠశాలలపై సమాజంలో నమ్మకాన్ని బలపరిచేలా ఉన్నాయి. ఈ ఉదంతం రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ బడుల పునరుజ్జీవానికి మార్గదర్శకంగా నిలుస్తోంది. పిల్లలు లేక మూత పడే ప్రమాదంలో ఉన్న పాఠశాలలు, కేవలం మౌలిక వసతులు మెరుగుపరచడం, ప్రజలతో చర్చలు జరపడం, విద్యాశాఖ చొరవ తీసుకోవడం వంటివి జరిగితే తిరిగి ప్రాణం పోసుకోవచ్చు అనే స్పష్టమైన సంకేతం ఇది. నారపనేనిపల్లి స్కూల్ – ఒక జీవంత సాక్ష్యం. గ్రామస్తుల, తల్లిదండ్రుల, అధికారుల మూడింటి భాగస్వామ్యంతో ఒక పాఠశాల ఎలా తిరిగి వెలిగిపోతుందో నారపనేనిపల్లి ఉదాహరణ చెబుతోంది. ఇది కేవలం చిన్నారి చదువుకు విజయగాథ మాత్రమే కాదు – ప్రభుత్వ వ్యవస్థలు సామర్థ్యం, సమర్థత కలిగి ఉన్నప్పుడే గ్రామీణ విద్యను ఎలా రక్షించవచ్చో తెలిపే గాథ.

## వరప్రసాద్ ను అభినందించిన దయాకర్ రెడ్డి

**కారేపల్లి, మహా:** సింగరేణి మండల పరిధిలోని మేకల తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సెంట్రల్ డీఎస్పీ పోస్ట్ కు ఎంపికయ్యారు. యూపీఎస్సీ నిర్వహించిన సీఏపీఎఫ్ ఎగ్జామ్ లో 256 వ ర్యాంక్ సాధించి సీఐఎస్ఎఫ్ సెంట్రల్ డీఎస్పీగా సెలెక్ట్ అయ్యారు. ఆయనను రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కార్యాలయ ఇంచార్జి దయాకర్ రెడ్డి వరప్రసాద్ను ను అభినందించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోతు రామ్మూర్తి నాయక్ ,ఇమ్మడి తిరుపతిరావు, సురేష్, రుప్లా నాయక్,



# చిలుకూరు కాంగ్రెస్ కంచుకోటగా మారిందా?

- వంశీకృష్ణ నేతృత్వంలో భారీగా కాంగ్రెస్ చేరికలు
- గ్రామ అభివృద్ధికి ప్రజా ప్రభుత్వంపై విశ్వాసం
- మొదటి ఏకగ్రీవ పంచాయతీగా చిలుకూరు దూసుకెళ్తోందా?

**మధిర, మహా:** తెలంగాణ ప్రజా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాల ప్రభావం మధిర నియోజకవర్గంలోని మారుమూల గ్రామాల వరకూ ప్రభావవంతంగా ప్రసరిస్తోంది. ఇటీవలి ఉదాహరణగా చిలుకూరు గ్రామం నిలుస్తోంది. పల్లెల పట్టణాలా మారాలన్న ఆశయాన్ని నెరవేర్చేందుకు నిరంతర కృషి చేస్తోన్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మార్గదర్శకత్వంలో %–% సర్పంచ్ నిడమానూరు సంధ్య, యువ నాయకుడు వంశీకృష్ణ నాయకత్వంలో %–% గ్రామం రూపురేఖలు మారుతున్నాయి. ఈ క్రమంలో గ్రామంలో పెద్దఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరికలు జరుగడంతో చిలుకూరు ఇప్పుడు స్థానిక ఎన్నికల్లో తొలి ఏకగ్రీవ పంచాయతీగా మారే అవకాశాలు గణనీయంగా కనిపిస్తున్నాయి.ఎ చిలుకూరు గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇందిరమ్మ గృహాలు, రహదారి విస్తరణ, తాగునీటి సరఫరా, విద్యా రంగ అభివృద్ధి, చేనేత కుటుంబాల ఆదరణ వంటి అనేక రంగాల్లో క్షేత్రస్థాయిలో అభివృద్ధి చూపింది. ఈ సంక్షేమ పథకాలను గ్రామస్తులు అనుభవించి, ఆ ప్రభుత్వం పట్ల గాఢమైన నమ్మకాన్ని ఏర్పరుచుకున్నారు. ఈ నమ్మకమే ఇప్పుడు రాజకీయంగా ఒక పుంత పెడుతోంది. గ్రామ యువ నాయకుడు నిడమానూరు వంశీకృష్ణ, మాజీ సర్పంచ్ సంధ్యతో కలసి గ్రామ అభివృద్ధికి చేసిన కృషి ఇప్పుడు ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంది. వారి శ్రమకు గౌరవంగా శుక్రవారం రాత్రి



గ్రామంలో జరిగిన భారీ కార్యక్రమంలో 150 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరాయి. ఇది కేవలం పార్టీ మార్పు కాదని, ప్రజా ప్రభుత్వానికి ఇచ్చిన మద్దతు అనుభవంలో నిబద్ధతగా నిలుస్తోంది. చిలుకూరు పంచాయతీ, ఈసారి జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ లేకుండా కాంగ్రెస్ ఖాతాలోకి వెళ్లే సూచనలు కనిపిస్తున్నాయి. గ్రామంలో ఏకగ్రీవానికి భరోసా పెంచేలా కాంగ్రెస్ అభివృద్ధి కల్పించిన మార్గం, ప్రజా ప్రభుత్వం తీరుపై ప్రజలలో గల నమ్మకం దీన్ని దిశానిర్దేశం చేస్తున్నట్లు కాంగ్రెస్ నేతలు అంటున్నారు. రైతు రుణ మాఫీ, ఆసరా పెన్షన్లు, ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి వంటి పథకాలతో పాటు పాఠశాల స్థాయిలో విద్యా ప్రమాణాల మెరుగుదల ఇవన్నీ చిలుకూరులో చోటుచేసుకున్నాయి.

టీఆర్ఎస్ హయాంలోనూ ప్రజల మద్దతు పొందిన వంశీకృష్ణ దంపతులు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఆ మద్దతును అభివృద్ధి కార్యాచరణలుగా మారుస్తూ ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, బ్లాక్ అధ్యక్షుడు చావా వేణు, ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు, డైరెక్టర్ అద్దంకి రవికుమార్ తదితరులు మాట్లాడుతూ %–% "చిలుకూరు గ్రామ ప్రజల మద్దతు చూస్తుంటే, ఇది స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు భారీ విజయానికి బీజంగా నిలుస్తుందని స్పష్టమవుతోంది. భట్టి విక్రమార్క దారి చూపిన అభివృద్ధి రహదారి తెలంగాణకు మార్గదర్శకమవుతోంది" అని తెలిపారు.

### ముందున్న లక్ష్యం .. శాశ్వత అభివృద్ధి

చిలుకూరు గ్రామ శాఖ అధ్యక్షుడు రావిరాల సత్యనారాయణ, ఖమ్మంపాడు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముప్వ వెంకయ్య బాబు, కర్నాటి రామారావు, అనుముల కృష్ణారావు, బండారు ఏడుకొండలు, శివాలయం చైర్మన్ జడ రాంబాబు తదితరులు పాల్గొన్న ఈ సభలో 'సంక్షేమం, అభివృద్ధి' అనే రెండు కీలక అజెండాలతో గ్రామ అభివృద్ధికి మున్ముందు మరింత పట్టుదలగా పనిచేస్తామని తెలియజేశారు.